పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

చౌటుప్పల్: స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు బుధవారం కలెక్టరేట్‌లో అవార్డులు అందజేశారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామం బహిరంగ మలమూత్ర విసర్జనరహిత విభాగంలో ఈ పురస్కారానికి ఎంపికైంది. గ్రామసర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్‌కు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీ వో నర్సింహ్మారావు, సెక్రటరీ జ్యోతి ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 అవార్డుకు మండలంలోని కొరటికల్ గ్రామ పంచాయతీ ఎంపికైంది. బుధవారం కలెక్టరేట్ జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చింతకింది రామకృష్ణ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్, ఎంపీఓ సలీం పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలోని మల్లాపురం గ్రామం ఎంపికైంది. బుధవారం కలెక్టరేట్ జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత చేతుల మీదుగా సర్పంచ్ కర్రె వెంకటయ్య అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని అన్నంపట్ల గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 అవార్డుకు ఎంపికైంది. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, ప్రభుత్వ విప్ చేతుల మీదుగా సర్పంచ్ పొట్ట వసుమతిజైపాల్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి తదితరులు ఉన్నారు.


రాజాపేట: రేణికుంట సర్పంచ్ బూర్గ భాగ్యమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్


బీబీనగర్: అవార్డు అందుకుంటున్న అన్నంపట్ల సర్పంచ్ వసుమతి జైపాల్‌రెడ్డి


చౌటుప్పల్: అవార్డును అందుకుంటున్న ఎస్. లింగోటం సర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్

అడ్డగూడూరు: మండల పరిధిలోని గోవిందాపురం గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) పురస్కారానికి ఎంపికైంది. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ వేలాదినెమ్మ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీడీఓ దం(డ)మూరి, ఏపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని దాచారం గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 అవార్డుకు ఎంపికైంది. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత చేతుల మీదుగా సర్పంచ్ అండెం రజిత అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ కె.యాదగిరి, డీపీఓ సునంద, ఎంపీడీఓ పోచిరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంపీఓ రఫూఫ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి బి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్) 2023 జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలోని రేణికుంట గ్రామం ఎంపికైంది. బుధవారం సర్పంచ్ బూర్గ భాగ్యమ్మ నర్సిరెడ్డిని, కార్యదర్శి బిర్రు పవన్‌లు అవార్డు అందుకున్నారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణారెడ్డిలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్: స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు అందుకుంటున్న మల్లాపురం సర్పంచ్ వెంకటయ్య


మోత్కూరు: అవార్డు, ప్రశంసా పత్రం అందుకుంటున్న దాచారం సర్పంచ్ రజిత


అడ్డగూడూరు: అవార్డు అందుకుంటున్న గోవిందాపురం సర్పంచ్

కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన 50 మందిరాక కుటుంబాలు సర్పంచ్ పిట్ట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు, మతాలు, కులాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుండు రమేష్, కన్నెబోయిన బలరాం, వెంకటేష్, మెట్టు మధు, జలీందర్, జానీ, బిల్ల నరేష్, నర్సింహ, అంతిరెడ్డి శంకర్, సత్యనారాయణ, ఉపేందర్, బిల్ల వీరేష్, విజయ్, శ్రీను, సత్యనారాయణ, ఉపేందర్ పాల్గొన్నారు.


కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

'చలో పరకాల'ను జయప్రదం చేయాలి

భువనగిరి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన చలో పరకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 15వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి చేపట్టనున్న బైక్ ర్యాలీ భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా మీదుగా అమరవీరుల స్థూపానికి చేరుకుని, అక్కడి నుంచి వినాయక చౌరస్తా మీదుగా ఆలేరు, జనగాం మీదుగా పరకాలకు చేరుకుంటుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, నర్ల నర్సింగ్‌రావు, చిక్కా కృష్ణ, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, మాయ దశరథ, శేఖర్, డీఎల్ఎన్ గౌడ్, పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్‌రావు, భాస్కర్, లక్ష్మణ్, శేఖర్, బలరాం, జనగాం కవితానర్సింహాచారి, విజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీవీ శ్యాంసుందర్‌రావు

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీఎస్‌పీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఎండీ చెటూ, ఎండీ యాకూబ్, బూపాక శంకర్, గుండ్లపల్లి అంజనేయులు, జమ్ము పర్వతాలు, సీసా వెంకటేష్, కందుల కుమార్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు సజావుగా సాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, కసావు శ్రీనివాస్‌గౌడ్, గవ్వల రాసామ్యా, మచ్చ మల్లేశం, సీస రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కందుల మల్లేష్, రాజుగౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం


వినతిపత్రం ఇస్తున్న ఐద్వా నాయకురాలు

భువనగిరిటౌన్: నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవ్వారు రామేశ్వరి, బట్టుపల్లి అనూరాధ అన్నారు. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు 14రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతూ బుధవారం అదనపు కలెక్టర్ భాస్కర రావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దోనూరు నిర్మల, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిఉండాలి

చౌటుప్పల్: ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని మల్లికార్జున హైస్కూల్‌లో బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఇద్దయ్య, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ

బొమ్మలరామారం: మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో 18 మంది లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను బుధవారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి సునీత, సర్పంచ్ బట్టీర్ బీరప్ప, నాయకులు గుజ్జ మల్లేష్, అంజయ్య, మంజుల సత్యనారాయణ, కట్టా సాయి రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో రెండో విడత కింద 33మందికి మంజూరైన గొర్రెల యూనిట్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యుడు శ్రీకాంత్, పరశురాములు, ఇందిర, క్రాంతిరేఖ, నర్సింహులు, మహేందర్, రాజు, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

ఆలేరురూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య విమర్శించారు. బుధవారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ అశోక్, ఎంపీటీసీ ప్రకాశ్, యూత్ అధ్యక్షుడు లోకేష్, జూకంటి సంపత్, కర్రె అజయ్, జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ పాక్షిమైక్యత చేపట్టిన దీక్ష బుధవారం నాటికి 400 రోజులకు చేరింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, చల్లూరు చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, మాటూరి వెంకటేశం, పీర్లపల్లి స్వామి, సామల భాస్కర్, ఎలగందుల శ్రీనివాస్, బల్ల బాలరాజు, కటుకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

భువనగిరి: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని డీఐఈఓ రమణి కోరారు. బుధవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఇంటర్ స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పట్టణ సీఐ సుధీర్ కృష్ణ, ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

చౌటుప్పల్: విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని తాళ్లసింగారం మాజీ సర్పంచ్ సుర్కంటి నర్సింహ అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రేగట్టె రాజిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ జంపాల కవితకృష్ణ, కొనసం భాస్కర్‌రెడ్డి, అంజయ్య, కృష్ణ, యాదయ్య, గణేష్, దాసు, బాలయ్య, సుదర్శన్, ప్రవీణ్, నర్సింహ, శ్రీశైలం, కీర్తి, ప్రియాంక, సౌమ్య, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

రామన్నపేట: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయులు కృషి చేయాలని దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. రామన్నపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.సంజీవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బొడ్డు శంకరయ్య, యాపాల క్రిష్ణారెడ్డి, వెంకటేశం, గోవర్ధనాచారి, సూర్యనారాయణ, నూల సిద్దప్ప, అనువర్ధాదేవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, రమాకుమార్, నాయకులు శ్యామల, భువనేశ్వరి, అనిత, జ్యోతి, జయమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

రాజాపేట: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బూర్గు స్వప్న అన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ ఉద్యోగులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ చేపట్టిన సమ్మెకు బుధవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు సంఘీభావం తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, ప్రమీల, కర్ర, మంజుల, తేజ, రోజమ్మ, లక్ష్మి, మంగ పాల్గొన్నారు.


రాజాపేట: చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

భూదాన్‌పోచంపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సునంద, వసంత, జంగమ్మ, రుక్మిణి, పారిజాత, మంజుల, అన్నపూర్ణ, స్వప్న, కళ్యాణి, హేమలత, పద్మ, మంగ ఉన్నారు.

తుర్కపల్లి: అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు మండల సీఐటీయూ నాయకులు పోతరాజు జహంగీర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్కొండ లింగయ్య, తోట వెంకటేశం, జ్యోతి, శ్యామల, సునీత, స్వరూప, సుజాత, లావణ్య, రజిని, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిరావాలి


భూదాన్‌పోచంపల్లి: సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న నాయకులు

భువనగిరి: ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిడ్డుల వెంకటేశం, పార్టీ సీనియర్ నాయకులు ఆదినారాయణ అన్నారు. బుధవారం పట్టణ శివారులో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొర్ర మహేందర్ రెడ్డి, ఎద్దు శ్రీనివాస్, చుక్క స్వామి, ఒరుగంటి అంజనేయులు, గులాం రసూల్, రాజు, రవి, శ్రీరాములు, శ్రీనివాసచారి, రాజశేఖర్, విశాల్ వెంకటేశం, కరుణాకర్, మురళి, చిన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్ యాదవ్, భారత లవకుమార్ అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోనియాగాంధీ హాజరవుతున్న ఈ సభకు కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్ భవ'ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్: ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పట్టణ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ యశోద, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ అలివేలు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండీ.బాబా షరీఫ్, అరుణ్‌కుమార్, పరమేష్ పాల్గొన్నారు.


మోత్కూరు: పథకం ప్రారంభోత్సవాన్ని టీవీలో వీక్షిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

మోత్కూరు: ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. బుధవారం గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వర్చువల్ మీటింగ్ ద్వారా ప్రారంభించిన ఆయుష్మాన్ భవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని స్థానిక పీహెచ్‌సీలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న వైద్య, ఆరోగ్య సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, కౌన్సిలర్ బి.శ్యామ్‌కృష్ణ, సీహెచ్ఓ దేవర పాల్గొన్నారు.

గుండాల: ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. బుధవారం భారత రాష్ట్రపతి ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తిలకించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, సీహెచ్ఓ భాషయ్య, సిబ్బంది రవికుమార్, రేఖ, సుష్మా, కవిత పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

భువనగిరి: మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో జరుగుతున్న సీపీఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అంతకు ముందు పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకుడు రాసాల వెంకటేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, కొండమడుగు నాగమణి, బస్వాపురం గ్రామ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, అనాజీపురం ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన, సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, పార్టీ మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య, మైసయ్య, శ్రీనివాస్, వెంకటేష్, బాలనర్సింహ, విష్ణు, భాస్కర్ పాల్గొన్నారు.


భువనగిరి: సమావేశంలో మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి

వలిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. రెండవ రోజు బుధవారం వలిగొండ మండల కేంద్రంలో కొనసాగుతున్న సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. సమావేశంలో మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, స్వామి, రాంచంద్రం, కూర శ్రీనివాస్, సురేందర్, వెంకటేశం, ముత్యాలు, నర్సిరెడ్డి, సురేష్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

ఆలేరురూరల్: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంఐ ఇక్బాల్, నవీన్‌కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: మండలంలోని పల్లె పహాడ్‌లో శ్రీ కృష్ణ యాదవ సంఘం గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి గురుబాల రాజు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల మహేష్, ఉపాధ్యక్షుడిగా చింతపండు వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గుంటి సాయి, కోశాధికారి గుంటి బాలకృష్ణ, సహ కోశాధికారులు గుండె బోయిన బాలరవయ్య, దాసరి గురు మల్లేశం, దాసరి మధులను, యూత్ అధ్యక్షుడిగా గుండె బోయిన బాల మల్లేష్, ఉపాధ్యక్షులుగా చింత వందు మహేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి గురు పరమేష్ ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్, రమేష్, రాములు, గణేష్, సత్యనారాయణ, గురు శ్రీశైలం, మల్లేష్ పాల్గొన్నారు.

మేరు సంఘం మండల కమిటీ..

యాదగిరిగుట్ట: మేరు సంఘం మండల కమిటీని బుధవారం జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు మడిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొట్టూరు రాజమల్లు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ సలహాదారులుగా గంగాపురం పుష్పగిరి, అధ్యక్షుడిగా కీర్తి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వెంపటి నవనీత్, జాయింట్ సెక్రటరీగా గంగాపురం లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ఆడెపు అంజపండు, ఉపాధ్యక్షులుగా గంగాపురం నాగేందర్, కొత్తకొండ రవీబాబు, గౌరవ అధ్యక్షుడిగా గంగాపురం శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా గంగాపురం చంద్రమౌళి, సహాయ కార్యదర్శులుగా గంగాపురం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా కొట్టూరు వీరేందర్, ఆదిమూలం గౌరిశంకర్, కీర్తి విజయ్‌లను ఎన్నుకున్నారు.

ఉద్యోగులకు అండగా టీఎన్‌జీఓ


నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

భువనగిరిటౌన్: ఉద్యోగులకు అండగా టీఎన్‌జీఓ ఉంటుందని ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలోని వివేరా హోటల్‌లో టీఎన్‌జీఓ ఉద్యోగుల సంఘం, జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడిగా భగత్, జిల్లా కార్యదర్శిగా ఖదీర్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కంచనపల్లి శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. టీఎన్‌జీఓ మాజీ అధ్యక్షుడు సీహెచ్ జగన్మోహన్‌ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉద్యోగ సంఘం నాయకులు ఇమ్మాన్యుయేల్, శ్రీకాంత్, పండు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, విజయసింహారెడ్డి, రజనీష్, ఇద్రీస్, జానయ్య, తిపిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్: సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్ అన్నారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష కొనసాగింది. దీక్షలో భాగంగా బుధవారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ నాయకులు ప్రకాశ్, రవి, స్వామి, ప్రసాద్, నాగార్జున, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్, మహేష్, శివరంజని, కవిత, చైతన్య సునీత, రేణుక, సంజీవ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

ఆలేరురూరల్: ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జెజాడి కుమార్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులకు రూ.16,400లు రావాల్సిన నెల వేతనంలో కోత విధించి రూ.8వేలు ఇస్తున్నారని ఆరోపించారు. ఆలేరు ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య, ఇక్కిరి కుమార్, అంజనేయులు, ఉదయ్, బైరి రాములు, ఎర్ర రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన నరేష్

రాజాపేట: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఐజ నరేష్ బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్వీఎం ఆస్పత్రిలో ఓ పేషెంట్‌కు హర్ట్ సర్జరీ చేయించుకుంటున్న పేషెంట్‌కు రక్తదానం చేశారు. ఇప్పటివరకు 14 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు.


రక్తదానం చేస్తున్న ఐజ నరేష్

సంక్షిప్త సమాచారం

మృతులకు నివాళి

వలిగొండ: మండలంలోని నాగారంలో బుధవారం వ్యవసాయ పొలం వద్ద గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై బండ అంజయ్య, జంగమ్మ మృతిచెందారు. రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వారి మృతదేహాలకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఆర్టీసీ అధికారులతో సమావేశం

చౌటుప్పల్: స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో నెలకొన్న సమస్యలపై ఆర్టీసీ అధికారులతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బస్‌స్టేషన్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, నార్కట్‌పల్లి డిపో మేనేజర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ ఆ కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి అనిల్, శ్రీను, బొడ్డ శ్రీరాములు, గుంటి దేవా, సాయిచంద్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే బహుజనులకు న్యాయం

భువనగిరిటౌన్: బీఆర్ఎస్‌తోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బాసాని మహేందర్ అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరిత, రాములమ్మ, అనిత్‌కుమార్, లింగస్వామి ఉన్నారు.

మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ ఎంపిక పోటీలు

రామన్నపేట: ఈ నెల 15,16 తేదీల్లో మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలస్థాయి క్రీడల నిర్వహణ కోసం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 15న అండర్- 14 విభాగంలో, 16న అండర్-17 విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పీఈటీలు బి.శ్రీనివాస్, సీనయ్య, మణి, శోభ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై ఫిర్యాదు

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో ఇంటి మార్టిగేజ్ కోసం దరఖాస్తు చేసుకున్న తనను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపిస్తూ జినుకల కనకయ్య బుధవారం అడిషనల్ కలెక్టర్ బి.వీరారెడ్డికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై కమిషనర్ శ్రీకాంత్‌ను వివరణ కోరగా ఇంటి మార్టిగేజ్ కోసం కనకయ్య తనకు నేరుగా దరఖాస్తు ఇవ్వలేదన్నారు. కార్యాలయంలో సెక్షన్‌లో ఇచ్చాడని, దానికి సరిపడా డాక్యుమెంట్లు లేవని చెప్పడంతో తనపై అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నాడని కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.